telugucalendars.in

# వృషభ రాశి ఫలితములు

**కృత్తిక 2,3,4 పాదములు (ఈ, ఊ, ఏ)**
**రోహిణి 1,2,3,4 పాదములు (వో,వా,వీ,వూ)**
**మృగశిర 1,2 పాదములు (వే,వో)**

**ఆదాయం-14 వ్యయం-11 రాజయోగం-6 అవమానం-1**

వృషభరాశి వారికి ఈ సం॥ **గురువు** ఏప్రిల్ 21 వరకు మీనం(లాభం) లోను తదుపరి సం॥ చివరి దాకా మేషం(వ్యయం) లోను సంచరిస్తు వ్యతిరేకఫలితాలు. **శని** సం॥ అంతా కుంభం (దశమం) లో సంచరిస్తు మిశ్రమ ఫలితాలు. అక్టోబర్ 30 వరకు **రాహువు** మేషం(వ్యయం)లో తదుపరి సం॥ చివరిదాకా మీనం(లాభం) లో సంచరిసూ మిశ్రమఫలితాలు. అక్టోబర్ 30 వరకు **కేతువు** తుల (షష్ఠం) లోను తదుపరి సం॥ ఆఖరు దాకా కన్య (పంచమం)లో సంచరిస్తు మిశ్రమ ఫలితాలు. డిసెంబర్ 27 నుండి ఫిబ్రవరి 05 వరకు **అష్టమ కుజుడు.**

ఈ సం॥ గోచారం పరిశీలింపగా ఈ రాశి స్త్రీ/పురుషులకు 10వ ఇంట శని వల్ల ఏ పని చేసిన వెంటనే ఆశించిన ఫలితం రాదు. ప్రతిదానికీ వాయిదాలు, ఎంత శ్రమించినా తగిన గుర్తింపు రాదు. పైగా పై వారి నుండి అధిక వొత్తిడికి గురవుతారు. ప్రథమార్థంలో 12వ ఇంట గురురాహువుల కలయిక వల్ల ఇతరులని నమ్మి మోసపోవటం, తప్పుడు పనులు చేయటం జరుగును. తప్పుడు గురువులు దొంగ బాబాలను నమ్మి ధనం నష్టపోతారు. తరువాత సంతానం మీమాటవినరు. ప్రేమవ్యవహారాలవల్ల సమస్యలు వస్తాయి. వారినిమిత్తం ఖర్చులు భారీగా పెరుగుతాయి. దాంపత్య జీవితంలో దినదిన గండం లాగా ఉండును. పెద్దలను సరిగ్గా లెక్కచేయరు. వారు మీవల్ల దుఃఖిస్తారు. భూగృహ విషయమై ధనం అధికంగా ఖర్చుపెడతారు. ద్వితీయార్థంలో ఇంట్లో శుభకార్యాలు జరుగును. బంధువులు సహకరిస్తారు. వృత్తిలో కీలక మార్పులు, స్థానచలన సూచనలు ఉన్నాయి. ఋణాలు చేస్తారు. ఆరోగ్యం నిర్లక్ష్యంచేసి వైద్యానికి డబ్బు ఎక్కువ ఖర్చుచేస్తారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రశాంతమైన నిద్ర ఉండదు.

ఉద్యోగులకు 10వ ఇంట శని, 12వ గురు రాహువుల వల్ల చెప్పుకోలేని సమస్యలు, ఆర్థికంగా చితికిపోవటం జరుగుతుంది. అధిక ఒత్తిడివల్ల ఆరోగ్యసమస్యలు వస్తాయి. మీకు నచ్చిన విధంగా స్థానమార్పులు జరగవు. జీతాలు సమయానికి పెరగవు. విదేశీ అవకాశాలు వస్తాయి. మిమ్మల్ని ఇబ్బందిపెట్టే ప్రయత్నాలు అనేకం చేస్తారు.

వ్యాపారస్థులకు ఈసం॥ పనిఎక్కువ లాభం అంతంతమాత్రమే. అక్రమమార్గంలో పనిచేద్దాం అని ఆలోచనలు తరచూ వస్తాయి. పరిస్థితికి అనుకూలంగా వ్యాపారంలో వేగంగా మార్పులు చేయలేరు. ఇతరులను నమ్మి నష్టపోయే అవకాశం ఎక్కువ. డబ్బులు ఎలా వెళ్ళిపోతున్నాయి అని ఒక నిఘా అవసరం. నూతన వ్యాపారస్థులు అధికంగా శ్రమించవలసి ఉంటుంది.

రాజకీయరంగంలో ఉన్న వారికి 10వ ఇంట శని వల్ల ఎంత శ్రమించినా గుర్తింపు సరిగ్గారాదు. ఎంత ధర్మంగా ఉన్నా పార్టీ సరిగా పట్టించుకోదు. గురు రాహువులవల్ల ప్రస్తుత పరిస్థితులకు తగినరీతిగా లౌక్యం పదర్శించి రాజనీతి అమలుచేస్తే గాని పనులు జరగవు అని గ్రహిస్తారు. పనిచేసిన చోటుకన్నా ఇతర చోటున ఉండవలసివస్తుంది.

విద్యార్థులకు గురుబలంలేదు. చదువుపై శ్రద్ధ పెట్టలేరు. ఇతర పనులమీద ఆసక్తితో విలువైన సమయాన్ని వృధాచేసి తరువాత చింతిస్తారు. దుష్టసాంగత్యం వల్ల విద్య చెడిపోతుంది. గురుశాంతి తప్పనిసరి. ఉన్నతవిద్యకి పలుమార్లు ప్రయత్నించాల్సి వస్తుంది. విదేశీ ప్రయత్నాలు వేగంగా సిద్ధిస్తాయి. రైతులు బాగా శ్రమిస్తారు. అధికరాబడి కోసం రసాయనాలు ఎక్కువగా ఉపయోగించి ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటారు. సేంద్రియ ఎరువులు వాడి తక్కువరాబడి వచ్చినా మీకు మంచి గుర్తింపు వచ్చి పురస్కారాలు అందుకుంటారు. పశుసంబంధ వ్యాపారాలలో సమస్యలు వస్తాయి.

**స్త్రీలకు** ప్రత్యేకత ఏమనగా కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. ఉద్యోగంలో పరిస్థితులు ఇబ్బందికరంగా ఉంటాయి. వేరే పరిశ్రమకు మారతారు. ఉద్యోగం కుటుంబం రెండిటిని చూసుకోవటం వల్ల ఆరోగ్యందెబ్బతింటుంది. గర్భిణీలు గురురాహు ప్రభావంవల్ల నిత్యం సౌందర్యలహరి పఠించాలి.

**కృత్తిక నక్షత్రం:** ఆగస్టు దాకా రాహు సంచారం వల్ల అనేక సమస్యలు, ఏపనీ పూర్తవకపోవటం, నిరుత్సాహం ఉంటుంది. రాహు శాంతి అవసరం. తదుపరి సం॥ అన్ని శుభఫలితాలు ఉంటాయి. పనిలో నైపుణ్యం, అందరి ప్రశంసలు పొందుతారు. కొత్త అవకాశాలు చేజిక్కించుకుంటారు. ఉద్యోగ వ్యాపారంలో కీలక మార్పులు చేస్తారు. అన్నిటా కలిసివస్తుంది. ప్రయత్నాలు సిద్ధిస్తాయి.

**రోహిణి నక్షత్రం:** అన్నివిధాలా సహకారం లభిస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేస్తారు. విదేశీ ప్రయత్నాలు సిద్ధిస్తాయి. ఆర్థికంగా స్థిరపడతారు. భూ వాహన కొనుగోలు చేస్తారు. కుంటుంబ అభివృద్ధి ఉన్నది. విద్యా బాగా సాగుతుంది. ప్రతిభా పురస్కారాలు అందుకుంటారు. పూర్వం కన్నా ఉత్సాహంతో పనిచేస్తారు. ఆరోగ్యం సహకరిస్తుంది. విలాసవంతమైన జీవనం గడుపుతారు.

**మృగశిర నక్షత్రం:** సమాజంలో కీర్తి గౌరవం పెరుగుతుంది. అవకాశాలను అందిపుచ్చుకుంటారు. అన్ని రంగాల్లోనూ కలిసివస్తుంది. శ్రమ తగిన గుర్తింపు, మన్ననలు పొంతుతారు. వివాహాది ప్రయత్నాలు సిద్ధిస్తాయి. కుటుంబ స్థితిగతులు పెరిగి విలాసవంతమైన జీవితం గడుపుతారు. గతంలో చేసిన పొదుపు తో భూవాహన బంగారు స్థిరాస్తులు పెంచుతారు.

**శాంతి:** గురు, శని, రాహువులకు జపదానాదులు చేయించాలి. నిత్యం శివదర్శనం, శనిప్రదోష పుజా అభిషేకం చేయించడం, శివదుర్గా అష్టోత్తరం పారాయణ, 'శ్రీదుర్గాయై నమః' నామస్మరణ, నూనె కొబ్బరి ఇనుము వస్తువులు దానం వల్ల శనిరాహు ప్రభావం తగ్గుతుంది.

COPYRIGHTS: మార్తి. శివరామ యజ్ఞనారాయణ శర్మ సిద్ధాంతి
TELUGU RASI PHALALU 2023-2024 (YEARLY & MONTHLY) TELUGUCALENDARS.IN | Read Discliamer